



# సిగ్గు సిగ్గు

- కొంచమైనా భాధ్యతుండక్కర్లేదా
- ప్రభుత్వాసుపత్రి లో దారుణం
- బతుకమ్మాటకు బదులుగా ముక్కాల పాటకు చిందులు

ములుగు, డిడి9 వార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో భతుకమ్మ సంబరాలు జరపాలనే ఆదేశాలు జారి చేసిన తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సంస్కృతి సంప్రదాయా సంబరాలు జరపాల్సిన అధికారులు తెలంగాణ బతుకమ్మ పాటలతో నృత్య నాట్యాలు చేసి అంబరాన్ని అందించాల్సింది పోయి వారి సంతోషం కోసం లేనిపోని సినిమా పాటలు పెట్టి అందులో ముక్కాల ముక్కాబుల పాటకు డ్యాన్స్ చేస్తూ సభ్యసమాజం తల దించుకునే పని చేసారు అది ప్రభుత్వాసుపత్రి ఎక్కువ శబ్దం కూడా చెయ్యకూడదు అలాంటిది బతుకమ్మ పేరు మాటున వాళ్ళు చేసిన పనికి స్థానిక వాసులు హవ్వా--- .ఇదేం పాడుపని అని తిట్టిపోస్తున్నారు తెలంగాణ సంస్కృతిని ఖూనీ చేస్తూ చేసిన పనికి తీవ్ర విమర్శలకు లోనయ్యారు ఇది ఎక్కడో కాదు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో జరగడం విశేషం బతుకమ్మ పాటలు పక్కన పెట్టి అందులో పని చేస్తున్న కిందిస్థాయి ఉద్యోగి చెప్పే మాటలను నమ్మి సినిమా పాటలకు అతనితో ప్రభుత్వ వైద్యాధికారి చిందులు వేయడం ఎంతవరకు సమన్వయసమని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు ఆయన చేస్తున్న చిందులను ప్రోత్సహిస్తూ మెడికల్ ఆఫీసర్ కూడా ప్రోత్సహించడం విశేషం ఇక్కడ జరుగుతుంది తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం బతుకమ్మ సంబరాల జల్సా వారోత్సవాల అనేది ఎవరికి అర్థం కాకుండా తరలివచ్చి వీక్షించారు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కాని పరిస్థితిలో ఆసుపత్రి ప్రాంగణంలో ఇలా జరగడం ఏమిటని ప్రతి ఒక్కరు ప్రశ్నించుకోవడం విశేషంగా మారింది.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

డ్రైవరు అప్రమత్తతతో తప్పిన ప్రమాదం. వరంగల్ నుండి చంద్రుగొండకు వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు సంగెం సమీపానికి చేరుకోగా, ఒక్కసారిగా ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం, ఎటువంటి గాయాలు కాలేదు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఊపిరి పీల్చుకొని, బయటికి వచ్చారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు తెలియాల్సి ఉంది. డిడి9 వార్త, హైదరాబాద్



## పాత కక్ష్యలతో వ్యక్తి హత్య

సూర్యాపేట, డిడి9 వార్త : పాత కక్ష్యతో వ్యక్తి చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలకలం సృష్టించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రాజీవ్ నగర్ కు చెందిన సారగండ్ల శివ(28) ను పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో దారుణంగా నరికి చంపారు. శివతో గతంలో పాత కక్షలు ఉన్న మధు, శ్రీరామ్, సతీష్ లే చంపారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతినికి భార్య అఖిల, కూతురు విజయశ్రీ, కొడుకు రిషి ఉన్నారు. ఘటన స్థలాన్ని డిఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ లు పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక జనరల్ ఆసుపత్రి కి తరలించారు.





## కౌలాస్ నాల ప్రాజెక్టులోకి భారీగా వరదా నీరు

జుక్కల్ సెప్టెంబర్ 26(డిడి9 వార్త) జుక్కల్ మండలంలోని సాగర్ గాం వద్దగల కౌలాస్ నాలా ప్రాజెక్టులో ఎగువప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో శుక్రవారం రాత్రి మళ్లీ భరిగా వరదా నీరు వచ్చి చేరింది.మూడు గేట్లు ఎత్తి వరదా కాలువ ద్వారా ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రాజెక్టు ఏఈఈ సుకుమార్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి 4838 కూసెక్కుల వరదా నీరు వచ్చి చేరిందని,మూడు గేట్లు ఎత్తేసి 7614 కూసెక్కుల నీటిని వరద గేట్ల ద్వారా వరద కాలువలో విడుదల చేస్తున్నామన్నరు.ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 458 మీటర్లు(1.237 టీఎంసీ)కాగా 457.85 మీటర్లు నీటిని ప్రాజెక్టులో నిలకడగా ఉంచడం జరుగుతుందన్నారు.వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడంతో ఆకస్మాత్తుగా వరద నీరు వచ్చి చేరడం జరుగుతుందని,వరదా ఉధృతి ఇలాగే ఉంటే 10,000 కూసెక్కుల నీరు కూడా విడుదల చేసే అవకాశం ఉందని,వరద కాలువ పరిసరాల ప్రాంత గ్రామ ప్రజలు ఈ రాత్రి కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.